జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 7-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# యూరియాకు కొత్త నిబంధనలు

- ఇక క్యూ లైన్లు లేవు-ఇప్పుడు మొబైల్ లో యూరియా బుకింగ్
- యూరియా బుకింగ్ లో కీలక మార్పులు
- భూ విస్తీర్ణాన్ని బట్టి విడతల వారీగా బుకింగ్
- రెండు బుకింగ్ మధ్య 20 రోజుల గ్యాప్ తప్పనిసరి



నిడమానూరు, జూలై 06( ప్రజాజ్యోతి):
యూరియా బుకింగ్ కు ఉపయోగించే మొబైల్ యాప్ లో పలు మార్పులు చేస్తూ ప్రభుత్వం కొత్త నిబంధనలను వెంటనే అమల్లోకి తీసుకొచ్చింది.ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీని మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై రైతుల భూ విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని విడతల వారీగా యూరియా బుకింగ్ కు అనుమతి ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారులు వెల్లడించారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంతో చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చూడడంతో పాటు, అక్రమ నిల్వలు, అధిక కొనుగోళ్లకు అడ్డుకట్ట శాఖ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. రైతులు తప్పనిసరిగా కొత్త నిబంధనలను తెలుసుకుని, వాటి ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని

7 లో..

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

గార్లపాటి కృష్ణారెడ్డి

నల్గొండ జూన్ 6,(ప్రజా జ్యోతి ): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోసం సర్క్యులర్లు జారీ చేసిన నేపథ్యంలో, నల్లగొండ జిల్లాలో కూడా 75 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని టి యు డబ్ల్యూ జే

మిగతా 4లో...



## పర్మినెంట్ ఉద్యోగం కోరితే... ఉద్యోగుల తొలగింపు

- బాధిత కుటుంబాల ఆందోళన- ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసనకు యత్నం
- 12 మందిని ప్రివెంటివ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

చింతలపాలెం, జూలై 6 (ప్రజాజ్యోతి):
పులిచింతల జలవిద్యుత్ (జెన్ కో) ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన కుటుంబాలు, నిర్మాణ సమయంలో ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు సోమవారం జెన్ కో ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో శాశ్వత ఉద్యోగ హామీలను అమలు చేయకుండా, గత 16 సంవత్సరాలుగా తమతో కేవలం కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహింపజేస్తున్నారని బాధితులు తెలిపారు. ఇటీవల స్థానికంగా పనిచేస్తున్న 12 మంది కాంట్రాక్టు...

5 లో..



## బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యం

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**-పోలీస్ గ్రీవెన్స్ డేలో 63 ఫిర్యాదులు స్వీకరణ**



**నల్లగొండ జూన్ 6,(ప్రజా జ్యోతి ):** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 63 మంది బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో కేసుల పురోగతిపై ఆరా తీసి, బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, దాడులు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు.

## ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



**హుజూర్ నగర్ జూలై 06 (ప్రజా జ్యోతి):** జంతు ప్రేమికులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని పశువుల వైద్యశాల నందు ఉచిత యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, ప్రభుత్వ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , హుజూర్ నగర్ మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ సంయుక్తంగా ప్రారంభించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రేబీస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి ఒక్కరూ తమ పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించాలని సూచించారు. అదేవిధంగా, హుజూర్నగర్ పట్టణంలోని జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సేవకులు, పెంపుడు జంతువుల యజమానులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై అవగాహన



**చింతపల్లి జులై 06(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) [illegible] కొనసాగుతుంది. మిగిలిన 11 రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ వేగవంతంగా పూర్తి చేయడం కోసం ప్రజల్లో అవగాహన [illegible] చేపడుతున్నారు. సవరణలో భాగంగా చింతపల్లి మండలం మోదుగులమల్లెపల్లి గ్రామపంచాయతీలోని సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై రెవెన్యూ అధికారుల సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మొత్త ప్రక్రియ బూత్ లేవల్ ఆఫీసర్ దే కీలకపాత్ర అవుతుంది.ఇక సర్పంచి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతి ఇంటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారం ఇస్తారని వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఫారం ను తిరిగి ఇస్తేనే మీ ఓటు హక్కు కొనసాగుతుందని గ్రామస్తులకు తెలిపారు.ఇంకా ఎన్యుమరేషన్ ఫారం తీసుకోనివారు ఉంటే తీసుకొని ఫారం పూర్తిచేసి ఇవ్వాలన్నారు. మీ ఓటు హక్కును మీ చేతుల్లోనే ఉందని గ్రామస్తుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శి రాజు,బిఎల్ఓ సుకన్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కలం కార్మికుల పిల్లలకు ఫీజులలో రాయితీ కల్పించాలని నిరసన, ధర్నా



**మిర్యాలగూడ,జులై 06, ( ప్రజా జ్యోతి ):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలిమెల నాగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఎండిఅస్లాంలఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన,ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేసేంతవరకు ఉద్యమాలుచేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ, ఎంఈఓ డి ధర్మా నాయక్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు బాలాజీ రావు, ప్రధాన కార్యదర్శిరమేష్.సీనియర్ జర్నలిస్టులో నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఖాజా నాజీముద్దిన్, సుమన్, కిషోర్,జిల్లా ప్రచార కార్యదర్శి కాశోజు నాగ చారి,బండ వేణుగోపాల్ రెడ్డి, అశోక్, రాచకొండ రమేష్, సునీల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**గరిడేపల్లి,జూలై 06(ప్రజా జ్యోతి):** మండల సరిహద్దులోని రాయిని గూడెం--హుజూర్నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి --167కు ఆనుకుని ఉన్న శ్రీ విజయ్ చందర్ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం భద్రతా నిబంధనలు,నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపిస్తు సోమవారం సూర్యాపేట కలెక్టరేట్లో నిర్వహిం చిన ప్రజావాణిలో పలువురు మండల వాసులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైస్ మిల్లు నుంచి వెలువడుతున్న వరిపొట్టు,దుమ్ము,ధూళి జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులకు తీవ్ర ఇబ్బంది లు కలిగిస్తున్నాయని ఆరోపించారు దుమ్ము కళ్లలో పడటం వల్ల పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని,గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన కూడా ఇందుకు ఉదాహరణగా పేర్కొ న్నారు.అదేవిధంగా ఇటీవల మిల్లు పైకప్పు నుంచి ఇనుప రేకులు, కడ్డీలు జారి రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులపై పడటంతో పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు.ఈ ఘటనలో ఒకరికి రెండు కాళ్లు విరగగా,మరొకరికి కాలు విరగడం, ఇంకొకరికి తలకు తీవ్ర గాయం కావడంతో పాటు పలువురికి స్వల్ప గాయాలయ్యాయని వివరించారు.మిల్లు వ్యర్థాల వల్ల సమీపంలోని వాగు నీరు కూడా కలుషితమవుతోందని,రెండేళ్లుగా మిల్లు నిర్వహిస్తున్నప్పటికీ కనీస ప్రహరీ గోడ కూడా నిర్మించలేదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లును పూర్తిస్థాయిలో తనిఖీ చేసి,భద్రతా నిబంధనలు పాటించకపోతే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని మండల వాసులు కలెక్టర్ను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జి.ఎల్లయ్య, నన్నేసాబ్, పి.దాసు,రాము,బి.వీరయ్య, జి.సైదులు,సత్యనారాయణ రెడ్డి,శేఖర్, రాంబాబు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే జైవీర్ భరోసా

**- మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం**



**హాలియా,జూలై6(ప్రజా జ్యోతి):** మండలంలోని మారేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పరామర్శించారు.సోమవారం ఉదయం మారేపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ వడ్డేగోని సరస్వతి లక్ష్మయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో బాధితుల కుటుంబాలను పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మెండే ఏడుకొండలు మాతృమూర్తి మారెమ్మ,గండు వెంకటేశం, మహంకాళి అంజయ్య కూతురు హిందూ ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుల చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయా బాధి త కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ.. ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.అలాగే రక్తహీనత తో బాధపడుతున్న బాలిక షేక్ ఉమేరా తబస్సుం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వెంటనే మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులతో చరవాణిలో మాట్లాడారు.అనంతరం గ్రామ సమస్యలపై సర్పంచ్ తో చర్చించారు.కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,ఉప సర్పంచ్ గండికోట సతీష్,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరడవాయిలో అధికారుల పర్యవేక్షణలో SIR ఓటరు నమోదు ప్రక్రియ



**మోతె జూలై 6( ప్రజా జ్యోతి ):** మోతె మండల పరిధిలోని నేరడవాయి గ్రామంలో SIR (ప్రత్యేక సమగ్ర సవరణ) ఓటరు నమోదు ప్రక్రియను అధికారులు నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేసి, ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, జీపీఓ రమేష్, బీఎల్వో రాజ్యలక్ష్మి పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## నేటి ప్రజావాణికి 76 దరఖాస్తులు

**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట కలెక్టరేట్ జూలై 06(ప్రజాజ్యోతి):**ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా,నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు,డీపీఓ 5 మున్సిపాలిటీ 5,డిడబ్ల్యూఓ 4 మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డిఆర్ఓ ప్రేమ్ రాజు,జడ్ పిసిఇఓ శిరీష డీపీఓ యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ,పిడి హౌసింగ్ సిద్దార్థ్,డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి,సిపిఓ కిషన్ డిఇఓ అశోక్,సంక్షేమ అధికారులు నరసింహారావు, దయానంద రాణి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి




**హాలియా,జూలై 6(ప్రజా జ్యోతి):**నల్లగొండ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాగార్జునసాగర్ నియోజకవర్గ టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనుముల మండల తాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఈ మేరకు టి యూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనుముల మండల తాహాసిల్దార్ బీ.చందర్ రావు,మండల విద్యాధికారి రామచంద్రయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులలో ఎక్కువమంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనని వారు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జర్నలిస్టుల పిల్లలకు రాయితీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బండా శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వనమాల కోటయ్య,జానారెడ్డి,చందు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

**-గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పనస శంకర్**

**మునగాల జులై 06 (ప్రజా జ్యోతి ):-**

సోమవారం గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో కలకోవ గ్రామంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పనస శంకర్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన యువతతో పాటు ఇప్పటివరకు ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోని అర్హులైన వారందరూ వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటర్ జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు చిర్రా శ్రీనివాస్, దొంగరి అప్పారావు ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన దరఖాస్తులను స్వీకరించారు. సీనియర్



కాంగ్రెస్ నాయకులు పనస అంజయ్య, పనస సింహాద్రి, నిమ్మ వెంకటేశ్వర్లు పాల్గొని గ్రామ ప్రజలను ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు.గ్రామంలోని పలువురు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటర్ నమోదు మరియు సవరణ దరఖాస్తులను సమర్పించారు.

## యరగండ్లపల్లిలో 'ఎస్ఐఆర్'పై అవగాహన

**-పలు సూచనలు చేసిన సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్**

**మర్రిగూడ,జులై 06(ప్రజాజ్యోతి ):**

మర్రిగూడ మండలంలో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మున్నయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 241, 242 పోలింగ్ కేంద్రాలను అధికారులు స్వయంగా సందర్శించి, ప్రక్రియ అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్బంగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో సవరించేందుకు ఈ ప్రక్రియను చేపట్టారని అన్నారు.మరణించిన వారి పేర్ల తొలగింపు,చిరునామా మార్పులు,ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల ఉంటే డూప్లికేట్ పేర్లు తొలగించడం జరుగుతుందని,ప్రతి ఇంటికి వెళ్లి బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు.గ్రామస్తులు ఆ ఫారాలను సక్రమంగా నింపి తిరిగి అందజేయాలన్నారు.అర్హులైన ఎవరూ కూడా ఓటు హక్కు కోల్పోకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని తెలిపారు.బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సేకరించిన వివరాలను యాప్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసే విధానాన్ని కూడా అధికారులు పరిశీలించారు. డిజిటల్ విధానంలో వివరాలు నమోదు చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, తప్పులు దొర్లే అవకాశం తగ్గుతుందని ఎంపీడీఓ మున్నయ్య తెలిపారు. ప్రతి బీఎల్ఓ బాధ్యతగా పని చేయాలని, ప్రజలకు ఎలాంటి



ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు.**ఓటర్లు ఎస్ఐఆర్ కు సహకరించాలి:సర్పంచ్:** యరగండ్లపల్లి ఓటర్లు ఎస్ఐఆర్ కు సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు.ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని, ఈ సువర్ణ అవకాశాన్ని గ్రామస్తులు ఎవరూ వదులుకోవద్దని కోరారు.ఫారం రాగానే సరైన సమాచారంతో నింపి వెంటనే బీఎల్ఓలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ అభివృద్ధితో పాటు ప్రజాస్వామ్య బలోపేతానికి ఈ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి 'సర్' ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే స్థానిక బీఎల్ఓలను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీసు పోస్టుల సంఖ్య పెంచాలి

**-హుజూర్ నగర్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్వీ నాయకులు**

**హుజూర్ నగర్ జూలై 06 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల పోస్టుల సంఖ్య 20 వేలకు పెంచాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హుజూర్ నగర్ ఆర్డీవో ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షే నీళ్లు, నిధులు, నియామకాలు అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా నిరుద్యోగులను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నట్లుగా 5 వేల నుంచి 7 వేల పోస్టులతో భర్తీ ప్రక్రియ చేపడితే నిరుద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. టీజీఎల్పీఆర్బీ ద్వారా కచ్చితంగా 20 వేల కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొండ సాయి చరణ్, నరసింహ వినయ్, వెంకటేశ్వర్లు, వెంకన్న, మహేష్, పవన్, ప్రవీణ్, నవీన్, గోపి, నరేష్, సురేష్, రమేష్, మహేష్, సత్యనారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ఎస్‌కు వెంటనే నూతన భవనాలు మంజూరు చేయాలి

**--సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున**



**మారిగూడ, జూలై 6(ప్రజాజ్యోతి ):** మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత విద్యార్థుల విద్యాభ్యాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని, వెంటనే నూతన పాఠశాల భవనాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అనేక తీవ్రమైన సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షం పడితే తరగతులు నిర్వహించడం కూడా కష్టసాధ్యంగా మారుతోందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తామని ప్రకటించిన యూనిఫారాలు ఇప్పటికీ అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.పాఠశాలలో తాగునీటి సౌకర్యం సక్రమంగా లేదని, మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నీటి వసతి లేక వినియోగానికి నోచుకోవడం లేదని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి శాశ్వత వంటగది లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వంట నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.స్వీపర్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిశుభ్రత, పరిపాలనా నిర్వహణ దెబ్బతింటోందన్నారు. గతంలో ప్రభుత్వం అందించిన 10 కంప్యూటర్లు అన్నీ మరమ్మతులకు గురై పనిచేయకపోవడంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కంప్యూటర్లను మరమ్మతు చేసి డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా పాఠశాలను సందర్శించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెడ్పీహెచ్ఎస్‌కు అత్యవసరంగా నూతన భవనాలు మంజూరు చేయడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, వంటగది, కంప్యూటర్ల మరమ్మతు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, మైల సత్తయ్య, శిరసనవాడ గణేష్, ఏరుకొండ రాఘవేందర్, ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్ రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి.. గార్లపాటి కృష్ణారెడ్డి



**నల్గొండ జూన్ 6,(ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోసం సర్క్యులర్లు జారీ చేసిన నేపథ్యంలో, నల్లగొండ జిల్లాలో కూడా 75 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని టి యు డబ్ల్యు జే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజేయు ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన, రాస్తారోకో చేపట్టి అనంతరం అదుపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కారణంగా జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు చెల్లించలేక కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ఈఅంశంపైగతంలోజిల్లావిద్యాశాఖాధికారికి, కలెక్టరేట్‌లోవినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోసంసర్క్యులర్లు జారీ చేసిన నేపథ్యంలో, నల్లగొండ జిల్లాలో కూడా 75 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా యాదయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు తెల్గమళ్ల దశరథ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కల పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాదారి యాదగిరి, అశ్వక్ అహ్మద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు ఆబోజు మదన చారి, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ,గంగాధర వెంకటేశ్వర్లు,వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే సలీం,జర్నలిస్టులు, నాయకులు చింత యాదయ్య, కత్తుల యాదగిరి, సోమశేఖర్, ఎండి సయ్యద్,చంద్రశేఖర్, రమేష్, రాంప్రసాద్,గుడిపాటి శ్రీనివాస్, సందీప్, అశోక్ కుమార్, బోగారి రామకృష్ణ, డి ,ఎస్ యాదవ్,బందేలస్వామి,బజరంగ్, ఖుద్దూస్ , ఎండి షరీఫ్ , యాదగిరి, కొండ స్వామి , రాంప్రసాద్, శంకర్,తరకొప్పుల శంకర్, ఎండి జుబేర్ ,అబ్దుల్ రహీం దేవరాపల్లి మహేందర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# నిడమనూరులో సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన



**నిడమనూరు,జూలై06(ప్రజాజ్యోతి):** నిడమానూరు మండల కేంద్రంలో సైబర్ క్రైమ్, డ్రగ్స్, భూతగాదాల పై సోమవారం నిడమానూరు ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీని ఎవరికీ చెప్పకూడదని సూచించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ప్రజలకు సూచించారు.

# పుట్టిన ఊరి అభివృద్ధే లక్ష్యం
# ప్రజాసేవలో ముందంజలో యువ సర్పంచ్



**మునగాల జులై 6 ప్రజా జ్యోతి ):-** మునగాల మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన యువ నాయకుడు కాంపాటి వెంకటేశ్వర్లు తన పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. గ్రామ ప్రజల సమస్యలను దగ్గరగా గమనించిన ఆయన, గ్రామాభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో సర్పంచ్ పదవికి పోటీ చేసి ప్రజల అపార ఆదరణతో అధిక మెజార్టీతో విజయం సాధించారు.సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారాయణగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు.గ్రామంలో తాగునీటి సౌకర్యాలు, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.యువతకు ఆదర్శంగా నిలుస్తూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న కాంపాటి వెంకటేశ్వర్లు, నారాయణగూడెంను మండలంలోనే కాక జిల్లాలోనూ ఆదర్శ గ్రామంగా నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో గ్రామ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.పదవిని అధికారం కోసం కాకుండా ప్రజాసేవకు వేదికగా భావిస్తూ గ్రామ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న యువ సర్పంచ్ కంపాటి వెంకటేశ్వర్లు, నేటి యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలుస్తున్నారు.

# మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాంకు నివాళులర్పించిన దళిత నేతలు




**మిర్యాలగూడ,జూలై 06,( ప్రజాజ్యోతి ):** మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా మునిసిపల్ 35,18 వార్డుల కౌన్సిలర్లు దైద సోమసుందర్, బూడిద సైదులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కత్తులసూర్యనారాయణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పెరుమాల్ల బాలస్వామి, జిల్లా అధ్యక్షుడు కొండేటి వెంకట్, గుడుపూరి శ్రీనివాస్, ఆర్కే, టీఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొండికత్తి లింగయ్య, ఉబ్బపల్లి భాస్కర్ లు నల్గొండ రోడ్ లోని వై జంక్షన్ వద్ద నున్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ నెల 14న హైద్రాబాద్ లో సంఘం గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



కోదాడ టౌన్, జూలై 06 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి దీక్షితకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.30 వేల చెక్కును కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు అన్నెం పాపిరెడ్డి మాట్లాడుతూ, పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం వారి వైద్య ఖర్చులకు ఉపశమనంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి పేద ప్రజల కు సీఎంఆర్ఎఫ్ నిధులు త్వరితగతిన మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం వైద్య బిల్లులతో ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి దీక్షిత కు మంజూరైన రూ.30 వేల చెక్కును ఆమె తండ్రి గంగిరెడ్డి కోటిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**-దళిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య**



భువనగిరి, జూలై 6, (ప్రజాజ్యోతి): భారత రత్న, సామాజిక న్యాయ సాధకుడు, మాజీ ఉప, ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, టీపీసీసీ దళిత విభాగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిగిల్ల బాలయ్య భువనగిరి పట్టణంలోని బాబు, జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులిగిల్ల బాలయ్య గారు మాట్లా డుతూ, బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం, దళిత సాధికారత కోసం చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొని యాడారు. ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ డైరెక్టర్ రంగా కృష్ణయ్య గారు కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురం అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆత్మకూర్ (ఎం) జూలై 6(ప్రజా జ్యోతి) :రాఘవాపురం గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు పల్లెర్ల--రాఘవాపురం బీటీ రోడ్డు, దుప్పెల్లి బీటీ రోడ్డు నిర్మాణం, గ్రామంలోని ఊరగండి మోరీ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత ఆధారంగా చేపట్టేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మద్రిపల్లి సతీష్, కూరెళ్ళ మహేష్, బొక్క వెంకట్ రెడ్డి, తుమ్మలగూడెం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ ఉద్యోగం కోరితే... ఉద్యోగుల తొలగింపు

**- బాధిత కుటుంబాల ఆందోళన- ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసనకు యత్నం**

**- 12 మందిని ప్రివెంటివ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు**








చింతలపాలెం, జూలై 6 (ప్రజాజ్యోతి): పులిచింతల జలవిద్యుత్ (జెన్ కో) ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన కుటుంబాలు, నిర్మాణ సమయంలో ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు సోమవారం జెన్ కో ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో శాశ్వత ఉద్యోగ హామీలను అమలు చేయకుండా, గత 16 సంవత్సరాలుగా తమతో కేవలం కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహింపజేస్తున్నారని బాధితులు తెలిపారు. ఇటీవల స్థానికంగా పనిచేస్తున్న 12 మంది కాంట్రాక్టు ఉద్యోగులను విధుల నుంచి తొలగించి, వారి స్థానంలో రామగుండం నుంచి ఆర్టిజన్లను నియమించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన స్థానిక కుటుంబాలను పక్కనపెట్టి ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం సరికాదన్నారు. తమకు గతంలో ఇచ్చిన హామీల ప్రకారం శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, తొలగించిన స్థానిక కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కొత్త నియామకాలపై పునఃసమీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా గతంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యోగం శాశ్వతం చేయాలని గతంలో ఇచ్చిన ప్రభుత్వ హామీ ఆధారంగా కోర్టు మెట్లు ఎక్కారు, కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చే సమయంలో జెన్ కో ఉన్నతాధికారులు కోర్టులో కేసులు ఉంటే ఉద్యోగం పర్మినెంట్ చేయడం సాధ్యం కాదని, కేసు ఉపసంహరించుకోమని కోరారు. దీంతో జెన్ కో ఉన్నతాధికారుల సూచనల మేరకు కోర్టులో కేసు ఉపసంహరించుకున్నారు. కానీ వారికి ఇప్పుడు నిరాశ ఎదురైంది. దీంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలు పులిచింతల ప్రాజెక్టు వద్ద ఉన్న తెలంగాణ జెన్ కో వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న చింతలపాలెం ఎస్సై పరమేష్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని బాధితులతో, జెన్ కో అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కొందరు బాధితులు ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిరసనకు యత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన కొనసాగిస్తున్న 12 మంది బాధితులను పోలీసులు ప్రివెంటివ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జెన్ కో ఎస్ఈ దేశ్య నాయక్ వివరణ కోరగా కాంట్రాక్టు గడువు ముగిసిందని, అయినప్పటికీ స్థానిక ఉద్యోగుల కొనసాగింపునకు ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ అంశంపై తుది నిర్ణయం ఉన్నతాధికారులదేనని, బాధితుల విజ్ఞప్తిని వారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**కొండమల్లేపల్లిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిరసన**

**ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు-వెంటనే ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్**





కొండమల్లేపల్లి, జూలై 6(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా కమిటీ పిలుపు మేరకు కొండమల్లేపల్లి మండలంలో సోమవారం జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాదె గిరిధర్ రావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కొనసాగించాలని కోరారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు తక్కువ వేతనాలతో, స్థిరమైన ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిల్లల విద్యా ఖర్చులను భరించడం భారంగా మారిందని అన్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో కూడా జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక ఫీజు రాయితీ అమలు చేసి వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. గత విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లాలో ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేసిన అధికారులు, ఈ ఏడాది ఎందుకు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలోని ఇతర జిల్లాల్లో ఇప్పటికే సర్క్యులర్లు జారీ అయినప్పటికీ, నల్లగొండ జిల్లాలో మాత్రమే ఆలస్యం చేయడం జర్నలిస్టుల పట్ల వివక్షకు నిదర్శనమని విమర్శించారు. వెంటనే సర్క్యులర్ జారీ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ డివిజన్ ఉపాధ్యక్షులు ఖాజా మొహినుద్దీన్, డివిజన్ కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, మండల జర్నలిస్టులు డి. అశోక్, బి. వెంకటరమణ, సయ్యద్ పాషా, కొర్ర నాగరాజు, భూతరాజు ఆంజనేయులు, ఎండి ఖదీర్, రాకేష్ గౌడ్, చేపూరి కార్తీక్, శేఖర్, కుంభం గిరి గౌడ్, భూతరాజు సైదులు, ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మీద కక్షతో కాళేశ్వరం ను పడావు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సతీష్**

పాలకవీడు, జూన్ 6(ప్రజా జ్యోతి ): కేటీఆర్ కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించడానికి వెళితే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు భయం పుడుతుంది అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు. సోమవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ పై కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంలోని మోటార్లను ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. కన్నెపల్లిలో నీరు ఉన్నాయా లేవా అని చెప్పి నిన్న బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించడానికి బయలుదేరితే అడుగడుగునా పోలీసులను అడ్డగా పెట్టి అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరించింది. అయినా కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతోటి పోలీసుల అడ్డంకులకు ఎదురు తిరిగి వారి బారికేట్లను సైతం పక్కకు నెట్టి కేటీఆర్ కన్నెపల్లి పంపు పరిశీలన పర్యటనను విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. అన్ని వార్త పేపర్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ మీద బురద జల్లడం కోసం కన్నెపల్లి పంప్ హౌస్ నుండి



మోటర్లు ఆన్ చేయకుండా రైతులను గోస తీపిస్తున్న పరిస్థితులను, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు కుతంత్రాల గురించి, కేటీఆర్ మీడియా ముందు బహిర్గతం చేయటం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంతం వీడి పంపులను ఆన్ చేసి రైతులకు నీరు ఇ వ్వాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కాళేశ్వర పర్యటన యాత్రకు శ్రీకారం చుట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో వెంకన్న వీరబాబు, వెంకటయ్య, నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**రాజాపేట తండా సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి-**

**రాజాపేటతండాలో ఉత్సాహంగా సాగిన మొక్కల పంపిణీ కార్యక్రమం**

**ప్రతి ఇల్లూ పచ్చదనంతో వికసించాలని సర్పంచ్ పిలుపు**



మద్రిగూడ,జులై 06(ప్రజా జ్యోతి): పచ్చదనమే ప్రగతికి అసలైన పునాదని మనం ప్రకృతిని కాపాడుకుంటే ఆ ప్రకృతి మనల్ని మన భావితరాలను కాపాడుతుందని రాజాపేటతండా సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరిత కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజాపేటతండాలో పెద్ద ఎత్తున మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామస్థులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి, వాటిని నాటడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.భావితరాల కోసమే ఈ హరిత యజ్ఞం రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ అకాల వాతావరణ మార్పుల వల్ల మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటాలని,నాటడమే కాకుండా, అది వృక్షంగా మారేంత వరకు పిల్లలలా సంరక్షించాలన్నారు.మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని,వాతావరణం చల్లబడుతుందని,భావితరాలకు రోగరహిత, ఆరోగ్యకరమైన జీవనాన్ని బహుమతిగా ఇవ్వవచ్చని తెలిపారు.ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, ప్రజల భాగస్వామ్యం లేకపోతే అవి విజయవంతం కావని,ప్రతి ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ మొక్కలు నాటి, రాజాపేటతండాను ఆదర్శ పచ్చని గ్రామంగా మార్చాలన్నారు. కేవలం మొక్కలు ఇవ్వడమే కాకుండా, పర్యావరణ ప్రతిజ్ఞ కూడా చేయించారు. గ్రామాన్ని పచ్చగా మార్చేందుకు సర్పంచ్ తీసుకున్న చొరవను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.



# అరుణోదయ నాగన్నకు ఘన నివాళులు



మిర్యాలగూడ,జూలై 06,( ప్రజాజ్యోతి ): అరుణోదయ కళా సంస్థ నాయకుడు, ప్రజాకళాకారుడు నాగన్న ఈ నెల 3న ఖమ్మం పట్టణంలో అమరత్వం చెందగా సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మిర్యాలగూడ ప్రజాసంఘాల తరఫున నాగన్నకు విప్లవ జోహార్లు అర్పించారు. జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు జ్వాలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగన్న 1974 నుంచి మరణించేంతవరకు ప్రజా కళలను గానం చేసి ప్రజాపంథ రాజకీయాలకు కట్టుబడి విలువలను పాటిస్తూ కడు పేదరికంలో కూడా ఆ భావజాలాన్ని విడవకుండా జీవించి సమాజానికి పోరాడే ప్రజలకు ఒక ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్య వేదిక బాధ్యులు బి. రామయ్య. హరి, శర్మ, వివి చారి, నీలకంఠం, చీదళ్ల యాదయ్య, సాగర్, సత్యం పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**15 చివరి తేదీ**

**లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**



కోదాడ టౌన్, జూలై 06 (ప్రజా జ్యోతి): కోదాడలోని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ ద్వారా ప్రభుత్వ వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ అనంతుల సతీష్ తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, యోగా, ల్యాండ్ సర్వేయర్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ అసిస్టెంట్, ఎలక్ట్రిషన్, బ్యూటిషన్, ఆఫీస్ ఆటోమేషన్ తదితర కోర్సులకు ఈనెల 15 వరకు దరఖాస్తులుస్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల వారు ౦౦౩ ఎవఎశీ ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రాగలరు నయా నగర్‌లోని బ్రిలియంట్ స్కూల్ పక్కన ఉన్న లక్ష్య డిస్టెన్స్ అకాడమీని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9542107771 నంబర్‌ను సంప్రదించవచ్చునీ తెలిపారు.

# బైండ్ ఓవర్ ను అతిక్రమించిన వ్యక్తికి రూ. 70 వేలు జరిమానా



పాలకవీడు, జూన్ 6(ప్రజా జ్యోతి ):పాలకవీడు మండలం యల్లాపురం గ్రామానికి చెందిన షేక్ హకీం తండ్రి మహబూబ్ అలీ అను అతడు కొద్ది రోజులుగా అదే గ్రామానికి చెందిన వివాహితను వేదిస్తుండగా అతనిపై పాలకవీడు ఎయస్ ఐ ఆర్. కోటేష్ కేసు నమోదు చేసి, సత్ప్రవర్తన నిమిత్తం పాలకవీడు మండల తాశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయనైనది. అయిన అతడి లో ఎలాంటి మార్పు రాకుండా మరలా అదే వివాహిత తో అసభ్యంగా ప్రవర్తించడము తో కేసు నమోదు చేసి జైలు కు పంపనైనది. సత్ప్రవర్తన నియమం (బైండ్ ఓవర్) ను అతిక్రమించగ పాలకవీడు యస్ ఐ పంపిన రిపోర్ట్ ఆధారముగా బైండ్ ఓవర్ ను అతిక్రమించినందుకు షేక్ హకీం కు రూ. 70,000/- జరిమానా విధించి కట్టించనా రని యస్ ఐ తెలిపారు.

# ఆనంద్ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కార్య వర్గం ఎన్నిక

**నూతన అధ్యక్షునిగా కొడారు రోశయ్య**

**పాల ఉత్పత్తి దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా కొడారు రోశయ్య.**



చిలుకూరు జూలై 6( ప్రజాజ్యోతి ):చిలుకూరు మండల కేంద్రంలో సోమ వారం ఆనంద్ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొడారు రోశయ్య, ఉపాధ్యక్షునిగా దొడ్డ రాంబాబు, డైరెక్టర్లుగా బండి శ్రీనివాసరావు, కొడారు వెంకటేశ్వర్లు, మాకెన వెంకయ్య, మాదాసు భారతమ్మ, సురగాని యాదగిరి, కొడారి నరసింహారావు, గండు లక్ష్మయ్య ఎన్నికయ్యారు.కాగా మాజీ చైర్మన్ ముక్కా వీరబాబు అధ్యక్షతన నూతన పాలక వర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా కొడారు రోశయ్య మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించాలన్నారు. పాల ఉత్పత్తి తో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.కాగా నూతన అధ్యక్షునిగా కొడారు రోశయ్య ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ రంగయ్య ను అభినందించారు.

# ఇంట్లో గోవా మద్యం... కేసు నమోదు



నూతనకల్... జూలై 06 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ తుంగతుర్తి ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి తాళ్లసింగారం గ్రామానికి చెందిన పలస లింగయ్య ఇంటి పై దాడి నిర్వహించగా గోవా మధ్యాహ్నం కొనుగోలు చేసి తన ఇంటి వద్దనే అమ్ముతున్నట్లు సమాచారం మేరకు దాడి నిర్వహించగా సుమారు 15 ఫుల్ బాటిల్ లు రాక్ఫోర్డ్ 12 బాటిల్ ఓల్డ్ మాక్రం రామ్ ఒక బాటిల్ రిజర్ ఏడు భాటీలు ఎస్టేన్ సెల్యూట్ రామ్ ఒక బాటిల్ మద్యాన్ని స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్క్ ఎస్సై రామకృష్ణ ఎక్సైజ్ ఎస్సై జయప్రకాష్ సోమవారం తెలిపారు ఈ సందర్భంగా తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి మద్యాన్ని తెచ్చి అమ్మినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చిన్నారులతో పుట్టినరోజు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చింది బత్తుల తిరుమలేష్



నూతనకల్ ..జులై 06 (ప్రజాజ్యోతి): తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు పెన్నులు, పండ్లు పంచిపెట్టారు మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బత్తుల తిరుమలేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి బత్తుల బిక్షం జ్ఞాపకార్ధంగా తన వంత సాయం అందించినట్టు తెలిపారు.. ప్రతీ సంవత్సరం తన పుట్టిన రోజు వేడుకలను పేద విద్యార్థుల సమక్షంలో జరుపుకుంటానని.. అలాగే ఈ సంవత్సరం కూడా ఈ చిన్నారుల మధ్యలో జరుపుకోవడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు తిరుమలేష్.. గత సంవత్సరంలో కూడా చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు, ప్లేట్స్ పంపిణి చేసినట్టు ఆయన గుర్తు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ రేణుక, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రాయితీ కల్పించాలని తహసిల్దారుకు వినతి

నార్కట్ పల్లి, జులై 6 ( ప్రజా జ్యోతి ): జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయాలనే డిమాండ్ తో టియూ డబ్ల్యూజే జిల్లా కమిటీ ఆదేశాలతో మండల కేంద్రంలో స్థానిక తహశీల్దారుకు మండల జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల హక్కుల కోసం, కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతోనే సర్క్యులర్ సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రజ్ఞాపురం శివశంకర్, ప్రజా జ్యోతి విలేకరి గుండెబోయిన సత్యనారాయణ యాదవ్,, గర్దాస్ వెంకటేశ్వర్లు, పసునూరి చంద్రశేఖర్, బండారు రాంబాబు, రాధారపు రమేష్, పల్లె తిరుమల్, బండారు చందు, మందచంటి,వెంకట్ రెడ్డి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణకే నిఘా నేత్రాలు

## మర్రిగూడ ఎస్ఐ రాంబాబు-సాయిబండతాండలో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ

## లైవ్ సీసీ టీవీ ఫుటేజీని వీక్షించిన గ్రామస్థులు




మర్రిగూడ, జులై 06(ప్రజాజ్యోతి): గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు స్పష్టం చేశారు. మండల పరిధిలోని కుదభక్షుపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన సాయిబండతాండలో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ నిఘా కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ రక్షణలో సాంకేతికత ఏ విధంగా ఉపయోగపడుతుందో గ్రామ ప్రజలకు, యువతకు ప్రజాప్రతినిధులకు ఎస్ఐ రాంబాబు క్షుణ్ణంగా వివరించారు. సీసీటీవీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలను ఎస్ఐ రాంబాబు గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో జరిగే దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ఈ నిఘా కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రామంలో మహిళలు, విద్యార్థినులు పిల్లల భద్రత మరింత మెరుగవుతుందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన,గొడవలు జరిగితే, తక్షణమే నిందితులను గుర్తించడానికి,కోర్టులో నిరూపించడానికి ఈ ఫుటేజీలు బలమైన సాక్ష్యాలుగా మారుతాయన్నారు. ఈ సందర్భంగా నిఘా కెమెరాల పనితీరును లైవ్ ఫుటేజీని ఎస్ఐ గ్రామస్థులకు స్వయంగా స్క్రీన్‌పై చూపించి అవగాహన కల్పించారు. గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన ఈ కెమెరాలను ఎవరూ ధ్వంసం చేయకూడదు. వీటిని మన ఆస్తిగా భావించి కాపాడుకోవాలని,గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరిగినా, లేదా కొత్త వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లో సీసీ నిఘా ఏర్పాటు చేయడం పట్ల తండావాసులు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఎం. అనిల్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాకు కొత్త నిబంధనలు

## -ఇక క్యూ లైన్లు లేవు-ఇప్పుడు మొబైల్ లో యూరియా బుకింగ్-యూరియా బుకింగ్ లో కీలక మార్పులు


## -భూ విస్తీర్ణాన్ని బట్టి విడతల వారీగా బుకింగ్-రెండు బుకింగ్ మధ్య 20 రోజుల గ్యాప్ తప్పనిసరి

నిడమానూరు, జూలై 06( ప్రజాజ్యోతి): యూరియా బుకింగ్ కు ఉపయోగించే మొబైల్ యాప్ లో పలు మార్పులు చేస్తూ ప్రభుత్వం కొత్త నిబంధనలను వెంటనే అమల్లోకి తీసుకొచ్చింది. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీని మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రైతుల భూ విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని విడతల వారీగా యూరియా బుకింగ్ కు అనుమతి ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంతో చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చూడడంతో పాటు, అక్రమ నిల్వలు, అధిక కొనుగోళ్లకు అడ్డుకట్ట శాఖ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. రైతులు తప్పనిసరిగా కొత్త నిబంధనలను తెలుసుకుని, వాటి ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. **-భూమి విస్తీర్ణాన్ని బట్టి కొత్త విధానం**కొత్త మార్గదర్శకాల ప్రకారం రెండెకరాల వరకు భూమి ఉన్న రైతులు ఎలాంటి పరిమితులు లేకుండా ఒకేసారి పూర్తిపరిమాణంలో యూరియాను బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. రెండు నుంచి ఐదెకరాల వరకు భూమి కలిగిన రైతులు తమకు కేటాయించిన యూరియాను రెండు విడతల్లో 50 శాతం 50 శాతం చొప్పున బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు మూడు విడతల్లో 40 శాతం - 30 శాతం - 30 శాతం నిష్పత్తిలో యూరియా బుక్ చేసుకునేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. -20 రోజుల గ్యాప్ తప్పనిసరిరైతులు ఒకసారి యూరియా బుక్ చేసుకున్న తర్వాత తదుపరి బుకింగ్ చేసుకునేందుకు కనీసం 20 రోజుల వ్యవధి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే యాప్ లో బుకింగ్ కు అవకాశం ఉండదని అధికారులు తెలిపారు. కాబట్టి రైతులు తమ పంటల అవసరాలను ముందుగానే అంచనా వేసుకుని బుకింగ్ చేసుకోవాలని సూచించారు. -మొబైల్ నెంబర్ లింక్ తప్పనిసరియూరియా బుకింగ్ కోసం రైతులు తమ మొబైల్ నంబర్ ను సంబంధిత యాప్ తో అనుసంధానం చేసుకోవడం తప్పనిసరి. మొబైల్ నంబర్ లింక్ చేయని రైతులు ముందుగా ఆ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని






వ్యవసాయ శాఖ సూచించింది.-యూరియాకు కొరత లేదు : నిడమానూరు వ్యవసాయ అధికారి ముని కృష్ణ యూరియా అందరికీ సరిపడా ఉంది. విడతల వారీగా సరఫరా కొనసాగుతుంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా యాప్ ద్వారా బుక్ చేసుకుని ఎరువులు పొందాలి. ఈ ఖరీఫ్ సీజనకు అవసరమైన నిల్వలు పూర్తిగా అందుబాటులోకి వస్తాయి అని తెలిపారు. జిల్లాలో సెప్టెంబర్ నెల వరకు సుమారు 85 వేల టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా...ఇప్పటికే 41 వేల టన్నుల యూరియా జిల్లాకు చేరిందని ఆయన వెల్లడించారు. అందులో రైతులు ఇప్పటివరకు 24 వేల టన్నుల యూరియాను యాప్ ద్వారా కొనుగోలు చేశారు. ప్రస్తుతం సుమారు 17 వేల టన్నుల నిల్వ రైతులకు అందుబాటులో ఉందని చెప్పారు. ఇది ఇలా ఉంటే నిడమానూరు మండలానికి సుమారు 3800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా నేటికి 1200 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే మండలానికి చేరింది. మిగితా సుమారు 2600మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నదని నిడమానూరు ఏవో మునికృష్ణ పేర్కొన్నారు. అదనంగా గోదాముల్లో కూడా నిల్వలకు సిద్ధం చేశామని తెలిపారు . జూలై, ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో అవసరమైన మిగిలిన యూరియా కూడా దశలవారీగా జిల్లాలోని మండలాలకు చేరుతుందని పేర్కొన్నారు.



# ఏక్ పెడ్ మా కే నామ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 06(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) 2026 జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలు, ఇతర మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీని తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పౌరులు మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని తమ ఫోటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటడం చేపట్టి హరిత సూర్యాపేట నిర్మాణానికి అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం గురించి మరింత సమాచారానికి ఎన్జీసీ జిల్లా కోఆర్డినేటర్ లామ్ దేవరాజు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పి సిఇఓ శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిపిఓ యాదగిరి,సిపిఓ కిషన్, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ కు ఘననివాళి



**హాలియా,జూలై6(ప్రజా జ్యోతి):** సామాజిక న్యాయ పోరాట యోధుడు మాజీ భారత ఉప ప్రధాని సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయసాధనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన అంకిత భావం నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు,నకిరేకంటి సైదులు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్ మొహినుద్దీన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు,వర్కాల మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీలో వేగం పెంచాలి

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 06(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హరితహారంలో భాగంగా ఇచ్చే మొక్కలు అన్ని రకాలు ఉండేలా చూడాలని, ప్రజలు నాటుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఊరూరా పచ్చదనం పరుచుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలు, అటవీ శాఖ, వ్యవసాయం, నీటి పారుదల శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఖాళీ ప్రదేశాలు ఎక్కడ ఉన్నా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. స్కూళ్లలో పండ్ల మొక్కలు, హాస్టళ్లలో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ పరిసరాల్లో ఎకో క్లబ్ లను యాక్టివేట్ చేసి మొక్కల సంరక్షణ బాధ్యతను అప్పగించాలని సూచించారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, పరిశ్రమలు కూడా ఈ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. ప్రతి ఇండస్ట్రీ మేనేజ్‌మెంట్ తమ పరిసరాల్లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు. మొక్కలు నాటడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మొక్కల పంపిణీకి సంబంధించి మున్సిపల్ అధికారులు ముందస్తు ప్లానింగ్‌తో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పోస్టర్లు, ప్రచార చిత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందని మెచ్చుకున్నారు. ఇదే ఉత్సాహంతో క్షేత్రస్థాయిలో పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పి సీఈవో శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన:ఉప సర్పంచి



**చింతపల్లి జూలై 06(ప్రజాజ్యోతి):** నిత్యం ప్రజల మధ్య ఉంటూ గ్రామ సమస్యలతో పాటు ప్రజల సమస్యలను పరిష్కారం చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందితున్న మోదుగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ కి ఆ గ్రామ ఉప సర్పంచి సైదులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా పని చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న సర్పంచి ముద్దం మల్లేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.

# డిగ్రీ అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 06(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని బాలెంలలో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ,ఎస్టీ విద్యార్థినుల కోసం డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో బీఏ (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్),బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీకాం (జనరల్),బీఎస్సీ (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్),బీఎస్సీ (బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ), బీఎస్సీ (మైక్రోబయాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ) గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు సంబంధిత సర్టిఫికెట్లతో నేటి నుండి కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ల కోసం సంప్రదించవచ్చని తెలిపారు. అడ్మిషన్ కోసం టీసీ, ఎస్ఎస్సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, దోస్త్ ఐడీతో ఆసక్తి గల విద్యార్థినులు కళాశాలలో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్**




**హుజూర్ నగర్ జూలై 06 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు,ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేసి, పిఆర్సిని అమలు చేయాలని జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ డిమాండ్ చేశారు. సోమవారం హుజుర్నగర్ మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ హెల్త్ కార్డులు వెంటనే అమలు చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులు అందరికీ ఈ హెచ్ ఎస్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, టెట్ పరీక్షలు రద్దు చేయాలని, సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సరైనది కాదన్నారు. హుజుర్నగర్ మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సభ్యులు చిక్కుళ్ళ గోవింద్, మండల అధ్యక్ష ,కార్యదర్శులు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి యుటిఎఫ్ కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి, ఇందిరాల జ్యోతి, పూర్ణచంద్రరావు,సైదులు, రేపాకుల రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అజయ్ పాల్గొన్నారు.